---

అన్నియు నీతనిమూల మాతఁడే మాపాలఁ జిక్కె

అన్నియు నీతనిమూల మాతఁడే మాపాలఁ జిక్కె
కన్నుల వేడుకకు కడయేది యిఁకను // పల్లవి //

కామధేనువు గలిగితే గర్వించు నొక్కడు భూమి యేలితే నొకఁడు పొదలుచుండు
కామించి నిధి గంటె కళలమించు నొకఁడు శ్రీమంతుఁడగుహరి దక్కె మాకు // అన్ని //

పరుసవేదిగలిగితే పంతములాడు నొకఁడు ధరఁ జింతామణబ్బితే దాఁటు నొకఁడు
సురలోక మబ్బితే చొక్కుచునుండు నొకఁడు పరమాత్ముఁడే మాపాలఁ జిక్కెనిదివో // అన్ని //

అమృతపానముసేసి యానందించు నొకఁడు భ్రమసు దేహసిద్ధిఁ బరగు నొకఁడు
తమి శ్రీవేంకటేశుఁడే దాఁచిన ధనమై మాకు అమరి నామతిఁ జిక్కె వడ్డములే దిదివో // అన్ని //

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla